# పిడిపార

## కవికొండల వేంకటరావు

"పిడిరాయిలాంటి మనిషి ఎలా అయిపోయాడో!" అన్నారు కొందరు ప్రయాణీకులు, కొందరు ఉద్యోగస్థులు, కొందరు కార్మికులు, ఆ రైల్వేప్లాటుఫారమును "ప్రయాణి" వచ్చి ఆగీ ఆగటంతోటే! వెంటవెంటనే ఒక "స్ట్రెచర్" అక్కడ అప్పటికి సంసిద్ధముగా ఉన్న దాన్ని, బండిలోకి చొప్పించి, కొందరు కార్మికులు ఒక కళేబరాన్ని "స్ట్రెచర్" మీదకు ఎక్కించి దింపారు. ఉద్యోగస్థులు ఆ భోగీ అంతా ఖాళీచేయించి, భోగీని బండినుండి విడదీయించి, వేరే వెనుకపట్టాల మీదకు తీసుకుపోజేశారు. తట్టలు, పిడిపారలు, గునపాలు ఎన్నెన్నో దించివేయబడ్డాయి. ప్రయాణీకులందరూ ఆ భోగీలోను ఈ భోగీలోను మరోచోట సర్దుకున్నారు. అంతా అరగంటలో పూర్తిఅయి బండికి, బయలుదేరే ముందు ఇచ్చే అయిదు నిమిషాల కాలం ప్రోత్ప్రోగింపబడింది. బండిలో ప్రయాణించేవారు, ప్లాటుఫారమ్ మీదున్నవారు ఏకచూపు చూచేలా, రైల్వే డాక్టరు కళేబరాన్ని పరీక్షించి "కేవలం చనిపోలేదు ఇంకా ఈ ముసిలివానికి కొసప్రాణం గుండెల్లో కొట్టుకొంటూవుంది. మునికేదీపాన్ని ఒక్కొక్కప్పుడు ఎగసందోస్తే పూర్తిగా ఆరిపోవడం కద్దు. లేకుంటే మహాజ్వాలగా ప్రజ్వరిల్లడం కద్దు. ప్రయత్నించి చూస్తాను." అంటూ అప్పటికక్కడ ఒక "ఇంజెక్షన్" ఇచ్చాడు. రైలు వెళ్లిపోయింది.

స్ట్రెచర్ మీద మనిషి కదలలేదు. మెదలలేదు. ఊపిరికూడా వదుల్తూ వున్నట్టు అగపించలేదు. "మనిషి బతికి బాగావుంటే భోగీ అంతా ఖాళీ చేయించడమెందుకు?" అని కొందరి ఉద్యోగస్థుల వాదం.

నేను 'స్ట్రెచరు' మీద వరున్న మనిషిని తిలకించాను. చుట్టూకూడా పరికించాను. నాకు వాని యొక్క ప్రాణం పోవడంకన్న ఆ నిమిషమప్పుడు వాని యొక్క ప్రాకబడిన మోము, కడనే పండాకులు రాల్చే చెట్లు, కూడు లేకుండా తిరుగాడే కుక్కలు ఇలాంటివేవో మనస్సుకు నాటజొచ్చాయి.

నేను ఊరికే ఆ దారినిపొయ్యే వ్యక్తి మాత్రుణ్ణి మాత్రమే! ఏ సాయం ఎవరికీ చేసే ఆలోచనగాని, అంతరంగంగాని ఆ నిమిషమప్పుడు నాలో లేదు. నా నేత్రాలు మాత్రమే పనిచేస్తున్నాయి. తదితరింద్రియాలు విరామంగొన్నాయి నాలో తక్షణం!

ఆకులన్నీ రాలిపోయి, కొమ్మలన్నీ గోలుపోయి, ఏకైక స్కంధమాత్రంగా వున్న ఒకానొక ఎండుచెట్టు, అదిరా వాదూ,వా అన్నట్టు మున్ముందట సందేహంతోపిస్తూ, క్రమంగా ఆనవాలు పట్టబడి "ఇది అదే!" అన్నంత జ్ఞాపకం వచ్చింది ప్రకృతిమధ్య! దానిలో ప్రాణం లేకపోయినా దానిమీద ప్రాణి నిలబడేని అన్నట్టు ఒక నల్లని పిట్ట ఏదో వాలివుంది కూడాను. ఆ పిట్టను చూచినకొద్దీ అదీ ఆ చెట్టుకు సంబంధించిన దేమో అని కొంతసేపు ఆశ్చర్యము వేసింది కాని, ఇట్టే తుర్రోమని ఎగిరిపోయినంత అది ఆ చెట్టుది కాదనిపించింది.

మరిచుట్టూ పొలం ప్రకృతి, ఆకుపచ్చగా ఆకులువేసి పసుపుపచ్చగా పూవులుపూసి, అదో వేషం దాల్చిన స్త్రీలా మందమలయానికి చలింపుగంటూవున్నది. కాని ఈ చెట్టుమాత్రం చలనం ఏమాత్రం లేనిదై, స్పర్శకూడా తడిచెరదులేనిదై ఉండిపోయింది. దాని నంటి బదని కాలేదు. నాచూ లేదు పీచూ లేదు. మరి దాన్ని చెట్టు అనడమా? కట్టెఅనడమా? ఈలా ఆ చెట్టు వంక చూస్తూనే వున్నాను. 'ప్లాట్ ఫారమ్' మీదను ఉన్న ఆ కళేబరాన్ని ఎటకో కార్మికులు మోసుకుపోయారు. సామానేమైందో? ఆఖాగా అంతా ఒక లిప్తలో ఖాళీ! అతి నిశ్శబ్దం! మరో లిప్త అక్కడే నిలబడానా అంతా సందడే అంతా జనసమ్మర్దమే. ఎంచేతా అంటే మరో రైలు రాక మానదు కనుక.

నిజంగా ఒక లిప్తకు మరో లిప్తకు అంత భేదావా అని ఆశ్చర్యము వేసింది, రెండూ అనుభవించాను కాబట్టి నాకు! అలా ఆశ్చర్యము పొందుతూనే వున్నాను కాలం ఆగకుండా జరిగిపోయింది. గంట లెక్కడివో సాయంకాలం ఆరు కొట్టాయి.

మరో కొంతసేపట్లో సూర్యుడు పూర్తిగా పడమట పడిపోయి, సంధ్యారాగం తెలసే జాడలు పొడగట్ట సాగినాయి! సంధ్యారాగంలో కలిసి చిన్న వజ్రంలా ఒక నూతననక్షత్రం కనబడ జొచ్చింది. క్రమంగా సంధ్యారాగం అంతరించింది. ఆకాశంలో అక్కడక్కడ ఇంకా చుక్కలు విస్పష్టంగా మరికొన్ని కనిపించ సాగినాయి.

నా నడక యొక్క నాణ్యాన్ని ఆ నిమిషమప్పుడు కడితే, ఏదో అప్పటికప్పుడే మందడి గట్టుపుచ్చుకు, నేను ఈ ప్రపంచాన్నే మరిచి పోయాను. ఒకళ్లిద్దరు మనుష్యులు రెండుమూడు పసువులూ దసులైనా ఎవరో అన్నట్టు నేను పలకరించలేదు. ఎవని వా అన్న విచింతనం పోలేదు.

అయితే పొలంలో మేత పూర్తిగా మేసి, ఇంటికి వచ్చే రెండు గేదెల వెనకాల


అబ్బా...ఎంత భరింపలేని తలనొప్పి!



సారిడన్‌ను పుచ్చుకోండి

ఇప్పుడు క్రొత్త, ఆరోగ్య రక్షకమైన అభ్రకపు కాగితపు ప్యాకింగులో దొరకును ఒక బిళ్ల 2 అణాలు.
నొప్పిని పోగొట్టును-విశ్రాంతి నిచ్చును నవోత్సాహము చేకూర్చును.

ఇద్దఱు చిన్నపిల్లలు, ఆడపిల్లలు, ఒకరైతు ఎనిమిదేళ్లు, ఒకరైతు పదేళ్లు ఉండబోలు; వాళ్లిద్దఱూ చేతో చిన్న చొప్పపుల్లపుచ్చుకుని, ఆ పుల్లలతో 'చోచో' అని గేదెల్ని వారి యిళ్లకు తోలుకుపోతూ వున్నారు. వారి ఆ అదలింపునకు నేను మెలకువను గొన్నట్టు, తిరుగ ప్రపంచంలోబడి వాళ్ల సంభాషణ విన్నాను. అది ఇలా నడిచింది

"మా తాత పిడిపార ఎప్పుడూ ధగధగామనే మెఱిసిపోతూవుంటుంది."

"మా బాబు జెండాలు అలాంటి వేలే!"

"అబ్బో! నే నూడనట్టు చెపుతున్నావు! మీ బాబు జెండా లొక్కొక్కప్పుడు రంగు వెలిసిపోయేను. చిఱిగిపోయేను. కాని మా తాత పిడిపార ఎప్పుడూ వాడే! ఎప్పుడూ ధగధగే!" అంది పదేళ్ల పిల్ల

"ఆ స్తమానం తవ్వబోలు మీ తాత!"

"కాబోలు! ఆను తవ్వుతూంటే చూచావా ఏనాడైనా! ఇంటికి తెచ్చేలో ధగధగా మెఱిసిపోయేని! నా సెప్పడూ చూపలే దాన్ని? తవ్వింది తే మట్టి వుండదూ?

"అవితే నీళ్లలో కడిగేడు కాబోలు రోజూను?"

"కాదే! ఉక్కుతో సేయబడ్డదంట!"

"మీ తాత సెప్పాడా?"

"మా తాత సొప్పడమేంటి! అది వాడి బుజంమీద అలా మెఱిసిపోవడం నేను సాయంగా చూచేని!"

ఇలా వాళ్లనుకుంటూంటే, ఆ పిల్లతో నేను చెప్పడమా? "ఆ చనిపోయింది దాని తాతేమో?" అని నావితర్కింపు తుదకేమాటా వాళ్లతో చెప్పకుండా అనకుండా, నా మానాన్ని నేను వెళ్లిపోయాను.

................

ఆ పిల్ల ఎంతసేపు మఱివెదకినా ఆ పార కనిపించదు. పారతో తాతా కనిపించడు. తన తాత, అతని పిడిపార ఒకచోటి కెక్కడకో పోయి ఉన్నాయనే ఆమె నమ్మకము అని ఇప్పటికీ నా అమరగానము. ★


## రాజూ - పేద

వెల రు. 2-0-0

తపాల ఖర్చు ప్రత్యేకం.

ఆంధ్రగ్రంథమాల, మద్రాసు.






## గొల్లభామ పాలు

గడ్డకట్టించిన తీపిపాలు

ఆరోగ్యవంతమైన పాలునిచ్చునది.

ఇప్పుడు 4 ఔన్సుల టిన్నులలో కూడా లభించును.

నెజ్జీలుప్సు, పి. ఓ. బాక్సు. 180, మదరాసు-1.

NMM/G/2B



## బహిష్టు

"దేవీ పిల్సు" (Regd. No CDL/688) ఏ కారణమువల్లనైనను, యెన్నినెలలుగా ఆగిన బహిష్టును గ్యారంటీగా వెంటనే జారీచేయును వేనకువేలు సేవించి తృప్తిపొందియున్నారు గ్యారంటీగల ఔషధము నకలి మందును వాడి మోసపోకండి ధర (Ordinary) రు. 8 8 0 కొన్నినెలలుగా ఆగిన వాటికి (Special) రు 10 8 0 వి. పి. ప్రత్యేకము

## గర్భనిరోధం

సంతానముకోరనివారికి, 'స్పెక్ పిల్సు' (Regd No 2..6) 12 రోజులు సేవించిన శాశ్వతముగా 8 సంలకు గర్భము కలుగదు బహిష్టు మామూలుగా ఔతుంటారు వేనకువేలు సేవించి తృప్తిపొందియున్నారు. గ్యారంటీగల ఔషధము.

ధర రు 12 0 0 వి. పి. ప్రత్యేకము.

SEENU&COMPANY

POST BOX NO. 1638, MADRAS-1



## రహస్య గ్రంథం

"దాంపత్య రహస్యము" అను కొక్కోకం (ఫోటోలతో) 254 పుటలుగలది వెల రు. 2/ పోస్టు ఖర్చు వేరు V చంద్రా & కో., 28, అయ్యా మొదలివీధి, సౌకార్ పేట, మద్రాసు.



## రు. 1,08,000

885 ప్రైజులలో ఒరిస్సా గవర్నమెంటువారిచే అనుమతిపొందిన బారాబతీరాఫిల్ లో పంచబడును. (ఛైర్మన్ ఒరిస్సా పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్) టిక్కెటు రు. 1/ విక్రేతలకు 20% కమీషను వివరాలకు: హం సన్సు, పుప్పగుండూరు (గుంటూరుజిల్లా) అని వ్రాయాలి.